జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 2 | జనవరి | 2026 ◆ పేజీలు : 3



## నూతన సంవత్సరంలో...
# ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నూతన సంవత్సరపు వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, కలెక్టరేట్

మిగతా 2 లో...

- జిల్లాలో అందుబాటులో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్
- యూరియా కొరత ఉంది అనే దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దు
- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# రైతులకు సరిపడా... యూరియా నిల్వలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సాగు చేసే రైతులకు సరిపడా యూరియా స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని,మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం మన ఖమ్మం జిల్లాలో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 22 వేల 472 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు.యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని,జిల్లా యంత్రాంగం,జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలను సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున పోలీస్ సిబ్బందికి, హోంగార్డ్, ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ యంత్రాంగం చేసిన సమిష్టి కృషి ఫలితమే నేడు సంతోషకరమైన వాతావరణంలో వేడుకలు జరుపుకుంటానమని అన్నారు.సమాజ శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు యంత్రాంగం ఇదే స్పూర్తితో ముందుకు సాగలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఏసీపీలు, అర్ఐలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ కమిషనర్ కార్యాలయ మినిస్ట్రీయల్ స్టాఫ్,పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు కోసం రాజీలేని పోరాటం

- రాజ్యాంగపు నాలుగో స్తంభానికి గూడు లేదనటం భావ్యమా
- నూతన సంవత్సరంలో మంత్రుల మనసులు మారాలని ఆకాంక్ష
- న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని టిడబ్ల్యూజేఎఫ్ స్పష్టం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ప్రజాస్వామ్యానికి కాపలాదారులుగా నిలిచే జర్నలిస్టులకే నేడు నివాస భద్రత లేకపోవడం అత్యంత దురదృష్టకరమని, ఖమ్మంలోని 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు సాధించే వరకు రాజీలేని పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి.సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. నూతన సంవత్సరం కేవలం క్యాలెండర్ మార్పు మాత్రమే కాదని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం మరింత దృఢమైన ఉద్యమాలకు నాంది కావాలని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన 325 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయడం సహించేది లేదని హెచ్చరించారు. ఇళ్ల స్థలాల అంశంలో పాలకులను,అధికారులను నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సాగుతున్న పోరాటం రాజకీయ ప్రయోజనాల కోసం కాదని,వ్యక్తిగత లాభాల కోసం కూడా కాదని

మిగతా 2 లో...

## నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి





(మొదటి పేజీ తరువాయి...)

సిబ్బంది, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. రెవెన్యూ సంఘం, ఇతర అధికారుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి టి.ఎన్.జి.ఓ., టి.జి.ఓ., తహసిల్దార్ సంఘం, పంచాయతీ కార్యదర్శుల సంఘాలకు చెందిన సంఘాల క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు.నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన వివిధ వర్గాలకు చెందిన అధికారులు, సిబ్బంది నుంచి కలెక్టర్ కేవలం నోట్ బుక్స్, పెన్స్, చదువుకునే పిల్లలకు అవసరమయ్యే స్టేషనరీ వస్తువులు మాత్రమే తీసుకున్నారు.ఖమ్మం బాల సదనంకు చెందిన పిల్లలు,ఎస్సి, బీసీ, మైనారిటీ గురుకులాల పిల్లలు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.పిల్లలు సొంతంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ పరిశీలించి అభినందించారు.అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, చాంబర్ ఆఫ్ కామర్స్ కమీటీ, బ్రహ్మకుమారీలు, జూబ్లీ క్లబ్ కమిటీ, రైస్ మిల్స్ అసోసియేషన్,పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని,నూతనంగా ఎంపికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ పాలన బాగుండాలని, నూతన సంవత్సరంలో ఖమ్మం నగర వ్యాప్తంగా రోడ్డు పనులు, వివిధ అభివృద్ధి పనులు పూర్తి కావాలని,అభివృద్ధిలో దూసుకు పోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా సర్వతోముఖాభివృద్ధితో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ ఆకాంక్షించారు.





# జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు కోసం రాజీలేని పోరాటం

(మొదటి పేజీ తరువాయి...)

సంతోష్ చక్రవర్తి స్పష్టంగా తెలిపారు. ఇది సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల జీవన భద్రత, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం సాగిస్తున్న న్యాయపోరాటమని అన్నారు. ప్రభుత్వాలు మారినా,పాలకులు మారినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవకుండా కొనసాగితే ప్రశ్నించడం జర్నలిస్టు వృత్తి బాధ్యతేనని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్ జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ కి జిల్లా అధ్యక్షుడు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా,సంఘటితంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్,సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్,కందరపోయిన నాగకృష్ణ, సంతోష్ , సతీష్ , కొదుమూరి భద్రయ్య, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి,




రాంబాబు,తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప,కుంభం రవికుమార్, మణిదీప్, దిలీప్, తనుష్, వివేక్,నవీన్, అవినాష్, షకీల్, విగ్నేష్, నరేందర్, స్వర్ణ కుమార్, కాశీరాం, అఖిల్,రఫీ, భూక్య విగ్నేష్,అశోక్,సందీప్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు పంపిణీ



**తిరుమలాయపాలెం జనవరి 1 ప్రజా జ్యోతి:** మదర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సందర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని 100 మంది పేదలకు రగ్గులను పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ సేవా ట్రస్ట్ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో చలి ఎక్కువగా ఉండడంతో వృద్ధులు చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారని, తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గ్రామంలో పేదలు ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినా ఆస్పత్రికి వెళ్లి చూపించుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. తాగునీరు మరగపెట్టి తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గండమల్ల ఐశయ్య,అరుణ, వినోద, తదితరులు పాల్గొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వేలాది మంది పేద ప్రజలకు మదర్ సేవా ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు చైర్మన్ మందడి ఇజ్రాయిల్ ను ను తిరుమలాయపాలెం మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఇలాగే మరెన్నో కార్యక్రమాలు చేయాలని కోరుచున్నారు. మదర్ సేవ ట్రస్ట్ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ తను నమ్మిన సిద్ధాంతం కోసం, పేద ప్రజల బాగు కోసం ఇలాగే ముందుకు పోతానని, మండలంలోని పేద ప్రజలకు ఎవరికీ ఏమీ అవసరం ఉన్నా మదర్ సేవ ట్రస్టును సంప్రదించవలసిందిగా సూచించారు.

## గేటు కారేపల్లి లో నూతన సంవత్సర సంబరాలు



**కారేపల్లి, జనవరి 1, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కా రేపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ పూసం ఎల్లయ్య, కార్యదర్శి కే. అనుష ల ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాలకమండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం సర్పంచ్, కార్యదర్శి మాట్లాడుతూ నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధికి పాటుపడాలని మండలంలో అన్ని గ్రామ పంచాయతీల కంటే మన గేటు కారేపల్లి అభివృద్ధిలో ముందంజలో ఉండాలని గ్రామస్తుల, గ్రామ పెద్దల, అధికారుల, స్థానిక ఎమ్మెల్యే సహాయ సహకారాలతో అందరం కలిసికట్టుగా రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి సిబ్బంది, గ్రామస్తులు, యువత, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ పంపిణి చేసిన పాస్టర్ బోయ ప్రసాద్

- భరణిపాడు క్రీస్తుసంఘం చర్చిలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు





**వేంసూర్ జనవరి 1 ప్రజాజ్యోతి :** వేంసూరు మండలం లో భరణిపాడు గ్రామం లో క్రీస్తుసంఘం చర్చిలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి నూతన సంవత్సరం కానుకగా సునీత అనే సోదరికి కుట్టు మిషన్ పంపిణి చేశారు అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా పాస్టర్ బోయ ప్రసాద్ మాట్లాడుతూ అందరు సంతోషంగా ఉండాలి ఈ సంవత్సరం దేవుడు అందరిని మంచి దీవెనలు ఇవ్వాలి గ్రామంలో రైతులు, వ్యాపారులు, ఉద్యోగాలు చేసేవారు పని చేసుకునే వారిని దేవుడు దీవిస్తాడు మీ అందరికి సకల సంతోసాలు కలుగును అని చెప్పి గ్రామంలో అందరి కోసం ప్రార్ధన చేశారు ఈకార్యక్రమంలో భాగంగా కుట్టుమిషన్ పంపిణి చేసి ఇంకా మరి కొన్ని మిషన్ ద్యారా ఉపాధి మార్గాలు త్వరలో చూపుతానని చెప్పారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మందపాటి చిన్న మాధవరెడ్డి పరగడుపు అప్పారావు పర్స హనుమంతు గంధం సామెలు వర ప్రసాద్ పరసా వెంకటేశ్వరావు సంఘ సభ్యులు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు అనంతరం సంఘ సభ్యులు వచ్చిన వారికి విందు ఏర్పాటు చేశారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రూపొందించిన 2026 నూతన సంవత్సర మీడియా డైరీని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గురువారం ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని లోక్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ డైరీని విడుదల చేసి, ఫెడరేషన్ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు,సామాన్య ప్రజలకు అవసరమైన సమగ్ర సమాచారంతో ఈ డైరీని రూపొందించడం అభినందనీయమని అన్నారు.సమాచార రంగంలో ఉన్న ఈ డైరీ ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఈ సందర్భంగా సంఘం చేపడుతున్న కార్యక్రమాలను, డైరీ ప్రత్యేకతలను గవర్నర్‌కు వివరించారు.మంత్రి పొంగులేటి చేతుల మీదుగా ఆవిష్కరణ అనంతరం సచివాలయంలో రాష్ట్ర సమాచార,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,స్పెషల్ కమిషనర్ సీహెచ్ ప్రియాంకలు టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని వేర్వేరుగా ఆవిష్కరించారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, నాయకులు పద్మనాభరావు, జె. ఉదయభాస్కర్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. డైరీ ఆవిష్కరణ అనంతరం ఫెడరేషన్ ప్రతినిధులు గవర్నర్, మంత్రి ,స్పెషల్ కమిషనర్‌లకు పూల బొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి, చైర్మన్ విజయ్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన నారపోగు వెంకట్







**తల్లాడ, జనవరి 1 (ప్రజా జ్యోతి):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ నేత నారపోగు వెంకట్ పలువురు ప్రముఖులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబులను హైదరాబాదులోని సెక్రటేరియట్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారికి ఆయన బొకే, పుష్పగుచ్చం అందించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అభిరామ్ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ విలాసాగరం అభిరామ్, చార్టర్ అకౌంటెంట్ విలాసాగరం నంద కిషోర్, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల యువజన విభాగం నాయకులు ఇస్నపల్లి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు రావూరి దేవ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డాక్టర్ తుమ్మల యుగంధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను ముఖ్యమంత్రికి తెలియజేశారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సం క్షేమ పథకాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి గారు కూడా డాక్టర్ తుమ్మల యుగంధర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని సూచించారు.

# కారేపల్లిలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు



**కారేపల్లి, జనవరి 1,ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలో గురువారం మాజీ డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ముఖ్య అనుచరుడు మేదరి రాజా ఆధ్వర్యంలో సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్పంచులు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గాప్రసాద్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,నిరంతరం కాంగ్రెస్ పార్టీకి , ప్రజలకు తన సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి టోనీ,భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, సొసైటీ మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, యాలాద్రి, కురసం బిక్షం, గుగులోత్ బిక్కులాల్ మాజీ ఎంపిటిసి రామచందర్,లావుడియా నాగేష్, జిల్లా నాయకులు అడ్డగోడ ఐలయ్య,తోటకూరి రాంబాబు,తాజుద్దీన్, షఫీ,ఆజాం,హనీ, పాల్గొన్నారు.

# కారేపల్లి కేజీబీవీ కళాశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**కారేపల్లి, జనవరి 1 ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం ఆంగ్ల సంవత్సరాది 2026 వేడుకలు కళాశాల స్పెషల్ అధికారి అధికారి కే. ఝాన్సీ సౌజన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం జరగబోయే పరీక్షలలో విద్యార్థులు అందరూ మొదటి స్థానంలో ఉత్తీర్ణులై పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది కవిత, షాహిన్, సుల్తానా, ఝాన్సీ, విజయ, మమత, అన్నపూర్ణ, విజయలక్ష్మి , పార్వతి, రమ, శ్రీలత, వసంత, కృష్ణవేణి, సమీనా, ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

- ఖమ్మం పీఠాధిపతి సగిలి ప్రకాష్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గుట్టల బజార్ సెయింట్ జోసెఫ్ చర్చి నందు ఖమ్మం, కొత్తగూడెం ఉభయ జిల్లాల పీఠాధిపతులు సగిలి ప్రకాష్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.వేలాదిమంది భక్తులు పాత సంవత్సరానికి వీడ్కోలు తెలుపుతూ కొత్త సంవత్సరానికి స్వాగతిస్తూ బాల యేసుని సన్నిధానంలో ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్ మాట్లాడుతూ క్రైస్తవులుగా మనము అందరము యేసు క్రీస్తును అనుసరిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలవాలని,అర్ధరాత్రి వేళ గుట్టల బజార్ సంఘంలో వేలాదిగా పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, మీ ప్రార్థన జీవితం మాలాంటి వాళ్ళను కూడా ఉత్సాహపరుస్తుందని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఏసుప్రభు యొక్క మార్గంలో నడిచి ఎందరికో సహాయ పడాలని పేర్కొన్నారు. ఆ బాల యేసు యొక్క దీవెనలు కుల మతాలతో సంబంధం లేకుండా అందరూ పొందాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో విచారణ గురువులు తలపనేని అంతోని సిస్టర్స్ ,బ్రదర్స్ సంఘ పెద్దలు మరియు సంఘస్తులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో యువకుడు దొడ్డా నరేందర్ మృతి



**తల్లాడ, జనవరి 1 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని అన్నారు గూ డెం గ్రామానికి చెందిన దొడ్డ నరేందర్ (42)!గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. గురువారం మధ్యా హ్నం ఆయనకు ఆకస్మికంగా గుండెపోటు రావడంతో తుది శ్వాస విడిచారు.నరేందర్ గతంలో ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేశారు. ప్రస్తుతం హార్వెస్టర్ ద్వారా జీవనం సాగిస్తున్నాడు. నూతన సంవత్సరం రోజున అకాల మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. ఆయనను కడసారి చూసేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో వచ్చారు.